
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

నంద్యాల
జిల్లా వార్తలు 3
శనివారం 2 నవంబరు 2024

పేదల వంటింట్లో దీపం

పేద కుటుంబాల్లో దీపావళి కాంతులు విరజిమ్మేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక పథకాన్ని అమలు చేసింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలో ఒకటైన ఉచిత సిలిండర్ పథకం శుక్రవారం ప్రారంభమైంది. దీపావళి పండుగను పురస్కరించుకుని పేదలకు అందించే ఈ పథకాన్ని జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, అధికారులు ప్రారంభించారు. ఈ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తారు. ఇప్పటివరకు ఇంటి ఖర్చులో భాగంగా ఉన్న సిలిండర్ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది. దీంతో పేదల కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం లభించినట్లయింది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా మహిళలు చంద్రబాబు ప్రభుత్వ తీసుకొచ్చిన దీపం 2.0 పథకంపై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



బనగానపల్లె పట్టణంలో దీపం 2.0 పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కలెక్టర్ రాజకుమారి

దీపం పథకం మహిళలకు వరం

మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లె, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా ప్రభుత్వం చేపట్టి దీపం 2.0 పథకం మహిళలకు వరం అని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కలెక్టరు రాజకుమారితో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మహిళలకు ఉచిత సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం సమాన స్థాయిలో సీఎం చంద్రబాబునాయుడు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 5.77 లక్షల మంది, బనగానపల్లె నియోజకవర్గంలో 68వేల మంది, బనగానపల్లె మండలంలో 24వేల మంది దీపం పథకం వల్ల లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. వైసీపీ పాలనలో అధ్వానంగా ఉన్న రోడ్ల మరమ్మతులకు రూ.750 కోట్లలో పనులు చేపట్టి గుంతలు లేని రాష్ట్రంగా మారుస్తున్నట్లు బీసీ తెలిపారు. సూపర్ సిక్స్‌లో భాగంగా త్వరలో మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డోన్ ఆర్డీవో నరసింహులు, డిప్యూటీ సీఈవో సుధాకర్‌రెడ్డి, తహసీల్దారు నారాయణరెడ్డి, ఎంపీడీవో రమణ, ఏపీఎం శ్రీనివాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్లు హర్షణీయం



దీపం పథకం కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గ్యాస్ సిలిండర్లు సంవత్సరానికి మూడు అందించడం హర్షణీయం. దీని వల్ల మాకు సంవత్సరానికి రూ.3వేల ఆదా అవుతుంది.

-లక్ష్మీదేవి, కాపుల పల్లె, బనగానపల్లె మండలం

చంద్రబాబుకు రుణపడి ఉంటాం



ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటాం. గ్యాస్ సిలిండర్లు అందించి పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకుంటున్నారు.

-పుష్పావతి, ఇల్లూరు కొత్త పేట, , బనగానపల్లె మండలం


లబ్ధిదారులకు గ్యాస్‌సిలిండర్లు పంపిణీచేస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జేసీ విష్ణుచరణ్

జిల్లాలో 4,04,670 మందికి లబ్ధి

మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్

నంద్యాల కల్చరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దీపం 2.0 పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 4,04,670 మందికి లబ్ధి చేకూరనుందని మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ ఆవరణలో దీపం 2.0 పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. సిలిండర్ డెలివరీ అయిన తర్వాత 48 గంటల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. ఈ పథకంలో ఇబ్బందులు తలెత్తితే 1967 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఎస్‌వో వెంకట్రాముడు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా


మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి


ఆళ్లగడ్డలో గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


పాణ్యంలో సిలిండర్‌ను మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్


నందికొట్కూరు పట్టణంలో ఉచిత గ్యాస్ సిలిండర్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నేటి నుంచి శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు

- కార్తీకంలో మల్లన్న ఆర్జిత అభిషేకాలు నిలుపుదల
- సాధారణ రోజులలో మూడు విడతలుగా స్పర్శదర్శనం, సామూహిక అభిషేకాలు



శ్రీశైలం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మహాక్షేత్రంలో శనివారం నుంచి డిసెంబరు ఒకటే తేదీ వరకు కార్తీకమాసోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఇందు కోసం శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవారి ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్తీకమాసంలో క్షేత్రానికి తరలి వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా స్వామివారి అభిషేకాలను నిలుపుదల చేశారు. అదేవిధంగా కార్తీక సోమవారం, ఏకాదశి, సెలవురోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు దేవస్థానం అధికారులు కార్తీక మాసమంతా స్వామివారి గర్భాలయ ఆర్జిత అభిషే కాలను పూర్తిగా నిలుపుదల చేశారు. సెలవు, పర్వదినాలు, తదితర రద్దీ రోజులు మొత్తం 16 రోజులపాటు స్వామివారి స్పర్శదర్శనం, సామూహిక అభిషేకాలను నిలుపుదల చేశారు. ఆ సమయంలో భక్తులందరికీ అలంకరణ దర్శనం మాత్రమే ఉంటుం దని అధికారులు వెల్లడించారు. సాధారణ రోజులలో మూడు విడతలవారిగా ఉదయం 7:30 నుంచి 9 వరకు, 12:30 నుంచి 1:30 వరకు. రాత్రి 9 నుంచి 10 గంటల వరకు స్వామివారి స్పర్శదర్శనం కల్పిస్తారు. భక్తులు స్వామివారి స్పర్శదర్శనం టికెట్లు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే పొందాల్సి ఉంటుంది. నవంబరు నెల టికెట్లు దేవస్థానం వెబ్‌సైట్ డబ్ల్యూ.డబ్ల్యూ .డబ్ల్యూ. శ్రీశైలదేవస్థానం.ఓఆర్‌జిలో అందుబాటులో ఉన్నాయి.

మహిమాన్వితం కార్తీకమాసం



ధార్మిక భావాలకు విడిదిగా, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వారధిగా నిలిచే కార్తీక మాసం శనివారం నుంచి ఆరంభం కానుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని పుణ్యక్షేత్రాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.

4లో..

ప్రాజెక్టు మరమ్మతులకు రూ19.5 కోట్లు


వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఈ సుబ్బరాయుడు

నంద్యాల రూరల్, నవంబరు, 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పలు ప్రాజెక్టులకు ఉన్న గేట్ల మరమ్మతులకు ప్రభుత్వం రూ 19.5 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలుగుగంగ ఎస్ఈ సుబ్బరాయుడు తెలిపారు. శుక్రవారం నంద్యాల తెలుగుగంగ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బానకచెర్ల, పోతిరెడ్డిపాడు, అవుకు రిజర్వాయర్ల గేట్ల మరమ్మతుకు ఈ నిధులు వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. మరమ్మతులు చేయడం వల్ల నీటి సంరక్షణకు వీలుపడుతుందన్నారు. చివరి ఆయకట్టుకు సాగునీటిని అందజేస్తామన్నారు. జిల్లాలో రబీ పంటలకు నీరు పుష్కలంగా ఉందని, సరఫరా చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్నామని ఎస్ఈ సుబ్బరాయుడు తెలిపారు. రబీలో తెలుగుగంగ కింద సాగుచేసే పంటలకు నీరు సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. శ్రీశైలంలోని రిజర్వాయర్‌లో శుక్రవారం 881 అడుగుల మేరకు నీరు ఉందన్నారు. అన్ని ప్రాజెక్టులలో నీరు సంపూర్ణంగా నిల్వచేసి ఉంచామన్నారు. జిల్లాలో 96 కిలో మీటర్ల పరిధిలో 37 బ్లాకుల ద్వారా 1.14 లక్షల ఎకరాలకు నీటి ప్రవాహం కొనసాగుతున్నట్లు తెలిపారు.

క్లబ్ రాజకీయాలు

- ఆలూరు కాస్మోపాలిటన్ క్లబ్ చుట్టూ రాజకీయ ఉచ్చు..!
- ఆధిపత్యం కోసం ఇద్దరు నేతల పట్టు

5

ఉల్లిని త్వరితగతిన కొనుగోలు చేయండి

- మార్కెట్ కమిటీ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గౌరు చరిత

5

ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలి

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



చెత్తకుండీలో శిశువు మృతదేహం

5

ఆ 14 మందిని మళ్లీ విచారించండి

కర్నూలు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆధికారులు పాపం చేస్తే వెంటాడుతూనే ఉంటుంది. ఎంత తప్పించుకోవాలని చూసినా సాధ్యం కాదు. మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడిన అధికారులపై తొమ్మిదేళ్లుగా విచారణ సాగుతూనే ఉంది. తాజాగా మరోసారి విచారణ జరపాలని మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అనిల్‌కుమార్ సింఘల్ మెమో జారీ చేశారు.

పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన ప్రభుత్వ అధికారుల అవినీతి అక్రమాలు బదిలీ మీద వెళ్లిపోయినా ముగిసిపోవని చెప్పడానికి ఇది తాజా ఉదాహరణ. ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అవినీతిపై దాదాపు తొమ్మిదేళ్లుగా విచారణ సాగుతున్నది. కమిషనర్లు తప్ప ఇంజనీర్లు, ఇతర సిబ్బంది అవినీతి అక్రమాలు వాస్తవమే అని మున్సిపల్ శాఖ ఆర్‌జేడీ ఇచ్చిన నివేదికపై మళ్లీ పద్నాలుగు మందిని విచారించాలని మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అనిల్‌కుమార్ సింఘల్ మెమో జారీ చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు మరోసారి తమ వాదన వినిపించేందుకు అవకాశం కల్పించారు. ఈమేరకు మోమోలు జారీ చేశారు.


ఆదోని మున్సిపల్ కార్యాలయం

మిగతా 5లో..

విద్యార్థులకు అపార్ కష్టాలు



- తప్పుల తడకగా ఆధార్ వివరాలు
- డిజిటల్ కార్డుల జారీలో అడ్డంకులు

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రతి విద్యార్థికి అపార్(ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అథెంటిక్ రిజిస్ట్రీ) సంఖ్య అందించేందుకు కష్టాలు తప్పడం లేదు. ఆధార్‌లో ఉన్న సమాచారం మేరకు అపార్ కార్డులు జారీ అవుతున్నాయి. ఆధార్‌లో విద్యార్థుల వివరాలు తప్పుల తడకగా ఉండడంతో వాటిని ఆన్‌లైన్‌లో పొందుపర్చడానికి సమస్యలు తలెత్తుతున్నాయి. ముందుగా ఆధార్‌లోని వివరాలు సరి చేసి తర్వాత నమోదు చేయాల్సి వస్తోంది. ఆధార్ మార్చడానికి ప్రత్యేక అవకాశం కల్పిస్తే తప్ప ఆ ప్రక్రియ సజావుగా జరగదని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

30 శాతానికి పైగా విద్యార్థుల వివరాలు

జిల్లాలో అపార్ కార్డులు జారీకి కష్టాలు తప్పడం లేదు. ఈ కార్డులు జారీ బాధ్యతలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాశాఖ అప్పగించింది. నవంబరు 30వ తేదీలోగా పూర్తి చేయాలని ఇది వరకే ఆదేశాలు జారీ చేశారు. చాలా మంది విద్యార్థుల వివరాలు పాఠశాల రికార్డులో ఒకలా.. ఆధార్ కార్డులో మరోలా ఉన్నాయి. ఒకసారి అపార్ కార్డు ఇస్తే విద్యార్థి చదువు పూర్తయి.. ఉద్యోగం సాధించే వరకు ఇదే నంబరు కార్డు ఉంటుంది. కేంద్రం జారీ చేస్తున్న అపార్ కార్డులో విద్యార్థికి సంబంధించిన పూర్తి స్థాయి వివరాలు అందులో నమోదై ఉంటుంది. శాశ్వత డిజిటల్ గుర్తింపు సంఖ్యతో దేశంలో ఎక్కడ చదవాలన్న ఉపాధి అవకాశాలకు సంబంధించి ఈ కార్డు కీలకం కానుంది.



మిగతా 4లో..

యురేనియంపై యుద్ధం ...


యురేనియం వ్యతిరేక సమావేశంలో పాల్గొన్న ప్రజలు

దేవనకొండ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో యురేనియం తవ్వకాలపై సమీప గ్రామాల ప్రజలు యుద్ధం ప్రకటించారు. యురేనియం నిల్వల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం 68 బోర్లు వేసేందుకు అనుమతి ఇవ్వడంపై సమీప గ్రామాల ప్రజలు భగ్గుమంటున్నారు. తమ ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చే యురేనియం తవ్వకాలు జరిపితే ప్రత్యక్ష పోరాటానికి దిగి అడ్డుకుంటామన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి ఫారెస్టు సమీప గ్రామాలైన కప్పట్రాళ్ల, పి.కోటకొండ, ఈదులదేవరబండ, జిల్లెలబుడకల, మాదాపురం, బేతపల్లి, చెల్లెలచెలిమల, గుండ్లకొండ, బండపల్లి, నెల్లిబండ, బంటుపల్లి తదితర గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు శుక్రవారం ఫారెస్టులోని చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద చేరుకొని తవ్వకాలకు వ్యతిరేకంగా ముక్తకంఠంతో నినదించారు.

మిగతా 4లో..

టాలెంట్

ఆయన ఓ కళా ఖండం



కలంకారీ చిత్రకళాకారుడు శివప్రసాద్‌రెడ్డి

- కలంకారీ చిత్రాలకు దేశవ్యాప్తంగా ఆదరణ
- ఎన్నో అవార్డులు శివప్రసాద్‌రెడ్డి సొంతం

బనగానపల్లె, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సాధారణ రైతు కుటుంబంలో పుట్టి ఆయన రూపొందించిన కలంకారీ కళాఖండాలు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఆయన గీచిన కలంకారీ చిత్రాలు దేశవ్యాప్తంగా ప్రశంసలందుకున్నాయి. అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జి, ముఖ్యమంత్రులు ఎన్టీ రామారావు, నారా చంద్రబాబునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి నుంచి కూడా అవార్డులు అందాయి. బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామానికి చెందిన శివప్రసాద్‌రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. చిన్నప్పుడు ఇంటి నుంచి పారిపోయిన ఆయన రాంభోజనాయక్ అనే వ్యక్తి నుంచి కలంకారీ విద్యను నేర్చుకున్నారు. దానిమ్మ చెక్కలు, కరక్కాయ, మోదుగ పువ్వు, నీలం ఆకు పటిక బెల్లం రంగరించగా వచ్చే రంగులతో వస్త్రాలపై కలంకారీ చిత్రాలు వేస్తున్నారు. ఇలా కలంకారీలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారు.



కలంకారీ చిత్రం బుద్ధ చరిత్ర

కలంకారీ కళాఖండాలు

శివప్రసాదరెడ్డి కలంకారీ చిత్రకళకు నేటికీ జీవం పోస్తున్నారు. 40 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పు ఉన్న వస్త్రంపై పొడవైన కళాఖండాన్ని రూపొందించారు. ఇందులో రామాయణం, మహాభారతం, భాగవతం, శ్రీనివాస కళ్యాణం, రావణ అనుగ్రహ, గ్రామీణ జీవనం దృశ్యాలను ఎంతో అందంగా ప్రతిభావంతంగా కళాత్మకంగా చిత్రించారు. అలాగే 50 చదరపు మీటర్ల వస్త్రంపై రెండు వేల చిత్రాలను ఒకే చోట వేసి కళాప్రియుల హృదయాలు దోచుకున్నారు. గౌతమ బుద్ధుని చరిత్రను ఒకే వస్త్రంపై చిత్రించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. రాష్ట్రంలో ఇంతవరకు ఇటువంటి ప్రయోగాన్ని ఏకళాకారుడు చేయలేదని చెప్పవచ్చు.

కలంకారీ చిత్రకళకు అవార్డుల పంట

గత 35 ఏళ్లుగా కలంకారీ చిత్రాలను ప్రదర్శిస్తూ ఎన్నో అవార్డులను శివప్రసాద్‌రెడ్డి సొంతం చేసుకున్నారు. 1995లో జరిగిన పోటీల్లో బుద్ధుని చిత్రం వేసి దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామరావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. 1996లో మహాత్మాగాంధీ బర్త్ సెంటినరీ మెమోరియల్ అవార్డును అప్పటి మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి పి.చిదంబరం చేతుల మీదుగా అందుకున్నారు. 2000లో లేపాక్షి ఏపీ హ్యాండి క్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా హనుమాన్ రామాయణం చిత్రాన్ని గీసి స్టేట్ అవార్డును దక్కించుకున్నారు. 2004లో యునెస్కో ఎక్స్‌లెన్సీ అవార్డును అందుకోవడంతోపాటు గిన్నిస్‌బుక్‌లో కూడా స్థానం సంపాదించుకున్నారు. 2007 రామాయణ, మహాభారతం చిత్రాలను 1926 చిత్రాలను రెండేళ్ల పది రోజుల్లో పూర్తి చేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్నారు. 2012లో హ్యాండి క్రాఫ్ట్‌లో భారత ప్రభుత్వం నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. 2014లో కలంకారీ శిల్ప గురు అవార్డును అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ చేతుల మీదుగా అందుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుంచి కళారత్న అవార్డును సొంతం చేసుకున్నారు. 2021లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నుంచి వైఎస్సార్ అచీవింగ్ అవార్డును అందుకున్నారు. అలాగే 2024న నవంబరు 23న దక్షిణభారతదేశ క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ హ్యాండ్లూమ్ ఇండియా వారు చెన్నైలో కమలాదేవి చటోపాధ్యాయ అవార్డును అందుకోనున్నారు.

పది మందికి పంచుతున్నా

కలంకారీ శివప్రసాదరెడ్డి రాంభోజనాయక్ ఎందరికో శిక్షణ ఇచ్చారు. ఆయన అడగుజాడల్లో పలువురికి కలంకారీ విద్య నేర్పుతున్నా. ఆదాయంతో నిమిత్తం లేకుండా అనేక మంది యువకులకు శిక్షణ ఇస్తున్నా. గ్రామాల్లోనేగాక పట్టణాల్లో సైతం కళకు ఆదరణ ఉంటుంది. ప్రభుత్వం ప్రోత్సహిస్తే కలంకారీ చిత్రకళను మరింత విస్తృతం చేస్తాం.

- శివప్రసాద్‌రెడ్డి, కలంకారీ కళాకారుడు



అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నుంచి అవార్డు అందుకున్న శివప్రసాద్‌రెడ్డి (ఫైల్)



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుంచి అవార్డు అందుకున్న శివప్రసాదరెడ్డి(ఫైల్)



అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నుంచి అవార్డును అందుకున్న శివప్రసాద్‌రెడ్డి (ఫైల్)



శ్రీనివాస కల్యాణం కలంకారీ చిత్రం



రామాయణం, మహాభారతంలోని సన్నివేశాలు..

అవుకులో కొండచిలువ



ముళ్లపొదల్లో ఉన్న కొండచిలువ

అవుకు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : అవుకు పట్టణం శివరామయ్య తోటలోని హౌసింగ్ కాలనీలో శుక్రవారం కొండచిలువ హల్‌చల్ చేసింది. ఉదయం 10 గంటల ప్రాంతంలో కాలనీలోని ఓ ఇంటి సమీపంలో ముళ్లపొదల్లో దాక్కున్న కొండచిలువ బయటకు వచ్చి కోడిని నోట కరచుకొని వెళ్లింది. కోడి అరుపులతో స్థానికులు పొదల్లో గాలించారు. కొండచిలువ కోడిని మింగుతూ కనిపించటంతో ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. కొండచిలువ గంటసేపు ముళ్లపొదల్లోనే ఉండిపోయింది. అయినా ఫారెస్టు అధికారులు రావటం ఆలస్యం కావటంతో కొండచిలువ కనిపించకుండా పోయింది.

జస్ట్ మిస్..!



ఫ్లైఓవర్ రక్షణ గోడను ఢీకొట్టి అక్కడే నిలిచిపోయిన కారు

ఆదోని (అగ్రికల్చర్), నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఆదోని పట్టణంలోని పాత ఫ్లైఓవర్ బ్రిడ్జి మీద ఘోర ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం ఆదోని నుంచి ఆలూరుకు వెళ్తున్న ఒక కారు అదుపుతప్పి ఫ్లైఓవర్ బ్రిడ్జి గోడను ఢీకొంది. దీంతో రక్షణ గోడ ఒక్కసారిగా కుప్పకూలిపోయి కిందకు పడింది. ఆ సమయంలో కింద అటుగా వెళ్లేవారు శబ్దానికి అప్రమత్తమై పక్కకు పరుగులు తీయడంతో ప్రమాదం తప్పింది. మరోవైపు కారు పై నుంచి కిందకు దూసుకువచ్చి పడిపోయి ఉంటే ఘోర ప్రమాదమే జరిగేది. కారులో ముగ్గురు ప్రయాణిస్తున్నారు. స్థానికుల సహాయంతో కారును బ్రిడ్జిపై నుంచి అతికష్టం మీద పక్కకు తీశారు.

విద్యార్థులకు అపార్ కష్టాలు

(3వ పేజీ తరువాయి)

ఆధార్ వివరాలల్లో పెద్ద ఎత్తున తప్పులు ఉన్నాయి. ప్రస్తుతం అపార్ కార్డు విద్యార్థులకు తప్పనిసరి కావడంతో ఆధార్‌లోని తప్పులను సరి చేయాల్సి ఉంటుంది. గ్రామీణ వాసులు సమీప పట్టణంలోని ఆధార్ కేంద్రాలకు వెళ్లి తప్పులను సరి చేసుకోవాల్సి ఉంటుంది. పాఠశాలలో అడ్మిషన్ రిజిస్టర్ ప్రకారం ప్రధానోపాధ్యాయులు సర్టిఫికెట్ ఇస్తే, ఆ వివరాల ప్రకారం ఆధార్ కేంద్రాల్లో మార్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆధార్ వివరాల సవరణ బాధ్యత ప్రధానోపాధ్యాయులకు అప్పగిస్తే ప్రయోజనం ఉంటుంది. జిల్లా అధికారులు విద్యార్థుల ఆధార్ సమస్యలు పరిష్కరించేల్లా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తే ఆపార్ నమోదు మరింత వేగవంతమవుతుంది.

అపార్ నమోదైన విద్యార్థుల విరాలు

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు 2251
విద్యార్థుల సంఖ్య వివరాలు 4,78,600
అపార్ నమోదైన వారి వివరాలు 1,59,600
అపార్ పూర్తైన నమోదు శాతం 32.50

అపార్ శరవేగంగా జరిగేలా చర్యలు



ఆపార్ నమోదు ప్రక్రియలో సమస్యలు ఉన్నాయి. ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నాం. కమాండ్ కంట్రోల్ రూమ్, అపార్ కమిటీని పెట్టాం. ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. అయినప్పటికీ రాష్ట్రంలోనే అపార్ నమోదులో కర్నూలు జిల్లాలో 32.50 శాతం పూర్తయి రాష్ట్రంలోనే 7వ స్థానంలో ఉన్నాం. నవంబరు 30వ తేదీ నాటికి పూర్తికి ప్రణాళిక సిద్ధం చేశాం. దీన్ని వేగవంతం చేసేందుకు డిప్యూటీ ఉప విద్యాశాఖ, మండల విద్యాశాఖ అధికారులకు సూచనలు చేశాం. ఇక నుంచి విద్యార్థికి సంబంధించిన సర్టిఫికెట్లు, ఉపకార వేతనాలు, క్రీడలు వంటి వ్యక్తిగత వివరాలు సాధించిన విజయాలతో పాటు అపార్‌లో నమోదై ఉంటాయి. చాలా మంది విద్యార్థులకు ఆధార్ జారీ చేసేటప్పుడు పుట్టిన సంవత్సరం, పేరు, చిరునామా వంటి వివరాల్లో తప్పులుంటే, ఆపార్ రిజిస్టర్ కావడం లేదు.

-జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.శ్యామ్యూల్ పాల్, కర్నూలు

నగర పాలక సంస్థ ఉద్యోగులకు మెమో జారీ

కర్నూలు న్యూసిటీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ కార్యాలయంలో సమయ పాలన పాటించని 59మంది అధికారులు, ఉద్యోగులకు కమిషనర్ ఎస్.రవీంద్రబాబు మెమో జారీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో భోజనానికి వెళ్లేముందు మూమెంట్ రిజిస్టర్‌లో సంతకాలు పెట్టనందుకు 32మందికి, భోజనం అయ్యాక మూమెంట్ రిజిస్టర్‌లో 3.15 గంటల తర్వాత సంతకాలు పెట్టిన మిగిలిన 27 మందికి మెమో జారీ చేశారు. కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల మీద అధికారులు, ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ముందస్తు సమాచారం లేకుండా మెమో ఇవ్వడం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 10 గంటలకు కార్యాలయానికి వచ్చి సాయంత్రం 5.30 గంటలకు వెళ్లిపోతామని కొందరు అధికారులు, ఉద్యోగులు భీష్మించారు. కమిషనర్ తీసుకున్న నిర్ణయంపై కొందరు అధికారుల, ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

మహిమాన్వితం... కార్తీకమాసం

- నేటి నుంచి ఆరంభం
- ముస్తాబైన విష్ణు, శైవ క్షేత్రాలు

కర్నూలు కల్చరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఈ మాసం శివ కేశవులకు అత్యంత ఆరాధ్య పూర్వక మాసం కావడంతో భక్తులు నిత్యం పూజలకు సిద్ధమయ్యారు. అలాగే ఉభయ సంధ్యావేళల్లో దీప, ధూప, నైవేద్య, పూజాదికార్యక్రమాలు, నదీస్నానాలు, ఉపవాసాలు ఆచరిస్తూ ధార్మిక జీవన మార్గాన్ని అనుసరిస్తున్నారు. కార్తీక మాసం ఆరంభం అవుతూనే అయ్యప్ప భక్తులు మాలధారణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఒక పూట భోజనంతో ఉపవాసాలు పాటిస్తున్నారు. ఆధ్యాత్మిక పరంగా ఉపవాస దీక్షల వల్ల మనోశక్తి పెరగడంతోపాటు, మనసుకు ప్రశాంతత వచ్చి చేకూరుతుంది. ఇక ఆరోగ్య శాస్త్ర పరంగానూ శరీరానికి మితంగా ఆహారం అందుతుంది. మితాహారం వల్ల జీర్ణశక్తి పెరుగుదలతో పాటు, చురుకుదనం, శరీరంలోని మలినాలు శుభ్రం కావడం, జ్ఞాపక శక్తి పెరుగుతుందని ఆహార నిపుణులు సూచిస్తున్నారు. చలి కాలంలో ఒక పూట మాత్రమే ఆహారం తీసుకొని, మిగతా రెండు పూటలా ఎలాంటి ఆహారం తీసుకోకుండా పాటించే ఉపవాస దీక్షకు ఎంతో ప్రాధాన్యత ఉంది.



విద్యుద్దీప కాంతుల్లో శ్రీశైల మల్లికార్జున స్వామి ప్రధాన రాజగోపురం

యురేనియంపై యుద్ధం ...

- దేవాలయం వద్ద సమీపంలోని 11 గ్రామాల సమావేశం
- యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా ఐక్యపోరాటాలు




సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

(3వ పేజీ తరువాయి)

యురేనియం తవ్వకాలతో అడవి నాశనమై పర్యావరణం ధ్వంసమైపోతుందని, నీరు కలుషితమవుతుందని, పంటలు పండవని, పొలాలు నాశనమైపోతాయని, అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చని పల్లెల్లో యురేనియం తవ్వకాలు వద్దని, సేవ్ కౌలుట్లయ్య మల అంటూ పోస్టర్లతో పలు గ్రామాలకు చెందిన యువకులు ఆందోళన చేశారు. అటవీప్రాంతంలో యురేనియం కోసం బోర్లు వేసేందుకు వస్తే అడ్డుకుంటామన్నారు. తమ ప్రాణాలకు, పంట పొలాలకు హానీ కలిగించే యురేనియం తవ్వకాల నిర్ణయాన్ని ప్రభుత్వాలు వెనక్కి తీసుకోవాలని కోరారు. లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని పలు రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. కప్పట్రాళ్ల సర్పంచు చెన్నమనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మల్లికార్జున, వైసీపీ నాయకులు దివాకర్‌నాయుడు, సీపీఎం వీరశేఖర్, సీపీఐ వెంకటేశ్వరరెడ్డి, వెంకటస్వామిగౌడ్, సర్పంచు మహేశ్వరరెడ్డి, కోటకొండ సర్పంచు భర్త లింగన్న, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పి. కోటకొండలో రోడ్డు దిగ్బంధం: పి. కోటకొండకు వచ్చే వాహనాలను అడ్డుకొని గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. యురేనియం తవ్వకాలతో తమ బతుకులు నాశమైతామని ఆందోళన వ్యక్తం చేసి రోడ్డుపై అడ్డంగా బండరాళ్లని అడ్డుపెట్టారు. పోలీసులు జోక్యం చేసుకొని రోడ్డుపై బండరాళ్లని తొలగించారు.

గామా కిరణాలు వెలువడుతాయి



యురేనియం తవ్వకాలతో గామా కిరణాలు వెలువడి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. యురేనియం తవ్వకాలతో అక్కడ ఉన్న ఆలయాలు ధ్వంసమవుతాయి. పంటలు పండక, ప్రజలకు వ్యాధులబారిన పడి తీవ్ర నష్టం జరుగుతుంది.

-రవిశర్మ, కప్పట్రాళ్ల

25 గ్రామాలు నష్టపోతాయి



యురేనియం తవ్వకాలతో చుట్టు 25 గ్రామాలు తీవ్రంగా నష్టపోతాయి. వాతావరణ కాలుష్యంతో ప్రజల మనుగడ కష్టమవుతుంది. ఈ తవ్వకాలు జరపకుండా ప్రభుత్వాలు చూడాలి.

-కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి

యురేనియం తవ్వకాలు నిలిపేయాలి



గతంలో ఫ్యాక్షన్‌తో మా జీవితాలు నాశనమై ఇప్పుడిప్పుడే మెరుగుపడుతున్నాయి. ఈ తరుణంలో యురేనియం తవ్వకాలంటూ ప్రశాంతత లేకుండా చేస్తున్నారు. ప్రభుత్వాలు తవ్వకాలు ఆపేయాలి.

-కర్రెక్క, పి. కోటకొండ

భూములు నాశనం అవుతాయి



యురేనియం తవ్వకాలతో మా భూములు నాశనమైపోతాయి. తవ్వకాల భయంతో ప్రజలు వణికిపోతున్నారు. ఫారెస్టులో యురేనియం వెలికి తీయాలనే ఆలోచనలు మానేయాలి.

-నాగభూషణం రెడ్డి, పి. కోటకొండ

అమరవీరుల త్యాగాలు గొప్పవి

ఎస్పీ జి.బిందుమాధవ్



కర్నూలు క్రైం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు గొప్పవని ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. గురువారం రాత్రి జిల్లా పోలీసు కార్యాల యంలోని పరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపానికి పోలీసులు నివాళులర్పించారు. అనంతరం పోలీసు అమరవీరులను స్మరిస్తూ కొండారెడ్డి బురుజు వద్ద పోలీసులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలి: మంత్రి


ట్రాఫిక్ విభాగాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బీసీ, ఎస్పీ రాణా

బనగానపల్లె, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె పట్టణ జనాభా రోజు రోజుకూ పెరిగిపోతున్నందున ట్రాఫిక్ నియంత్రణకు అందరూ సహకరించాలని రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పిలుపునిచ్చారు. దీపావళి పండుగ రోజు గురువారం డోన్ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణాతో కలసి ట్రాఫిక్ అవుట్ పోస్టును ప్రారంభించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ పోలీస్‌లకు ప్రత్యేక గదిని మంత్రి బీసీ, ఎస్పీ ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్‌ను నియంత్రించి ప్రజలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారన్నారు. డోన్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు మంజునాథరెడ్డి, కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, ఎస్ఐ దుగ్గిరెడ్డి పాల్గొన్నారు.

చెత్తకుండీలో నవజాత శిశువు మృతదేహం


అంత్యక్రియలు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది

- ఆదోనిలో దారుణం

ఆదోని, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : చెత్తకుండీలో శిశువు మృతదేహం.. సంచిలో ఉన్న మృతదేహాన్ని కుక్కలు పీక్కుతింటుంటే స్థానికులు గమనించారు. ఆదోని పట్టణంలోని వడ్డెగేరిలో ఈ దారుణం చోటు చేసుకుంది. రెండు రోజుల మగ శిశువు మృతదేహాన్ని తీసుకొచ్చి చెత్త కుప్పలో గుర్తుతెలియని వ్యక్తులు పడేశారు. కాలనీవాసులు మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో ఆధారాలు తెలియడం లేదు. పుట్టిన పసికందు మృతదేహాన్ని ఇలా చెత్తలో ఎవరు పడేసిందీ తెలియడం లేదు. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

ఉల్లిని త్వరితగతిన కొనుగోలు చేయండి

- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత


మాట్లాడుతున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత

కర్నూలు అగ్రికల్చర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ యార్డులో రైతులు తెచ్చిన ఉల్లిని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి, బయటకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మార్కెట్ కమిటీ అధికారులను ఆదేశించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురువారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి యార్డుకు వచ్చి పరిశీలించారు. నాలుగైదు రోజులుగా తమ ఉల్లిగడ్డలను వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని, పండుగ పూట కూడా యార్డులోనే ఉండాల్సిన పరిస్థితి దాపురిస్తుందని రైతులు వాపోయారు. ఎందుకు ఉల్లి కొనుగోళ్లలో ఆలస్యం జరుగుతుందో మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వ్యాపారులు, ట్రాన్స్‌పోర్టు యజమానులతో అధికారులతో ఎమ్మెల్యే సమావేశాన్ని నిర్వహించారు. ఈనామ్ సర్వర్‌లో చోటు చేసుకున్న ఇబ్బందుల వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని, వెంటనే ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామన్నారు. భవిష్యత్తులో ఎటువంటి ఆటంకాలు ఎదురైనా నష్టం లేకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఉల్లిని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు లారీల యజమానులతో ఎప్పటికప్పుడు సమావేశమై రైతులు తెచ్చే పంట ఉత్పత్తులను సత్వరం కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, నల్కాపురం దేవేంద్రరెడ్డి, పెద్దపాడు పెద్ద బీచుపల్లి, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

అప్రెంటిస్‌షిప్‌నకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు రూరల్, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కర్నూలు ఆర్టీసీ జోనల్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ నజీర్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ ఉత్తీర్ణులైన వారు ఈనెల 5నుంచి 19లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య జిల్లాల్లో ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. ప్రధానంగా డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, పెయింటర్, మెషనిస్ట్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ ట్రేడ్‌లు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. వివరాలకు 08518-257025 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

ఆర్టీసీ బస్సులో వలస కూలీ మృతి

సి. బెళగల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో వలస కూలీ మృతి చెందాడు. ఈ ఘటన కర్నూలు బస్టాండ్‌లో శుక్రవారం చోటు చేసుకున్నది. సి. బెళగల్‌కు చెందిన కత్తి మల్లేష్ (39) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు వారం క్రితం పత్తి తీయడానికి వలస వెళ్లాడు. శుక్రవారం సి. బెళగల్‌కు రావడానికి నల్గొండలో బస్సు ఎక్కి కర్నూలుకు వచ్చాడు. తీరా కర్నూలులో ప్రయాణికులందరు బస్సు దిగిపోయారు. మల్లేష్ మాత్రం సీట్లులోనే నిద్రలో ఉన్నట్లు ఉండగా, డ్రైవర్, కండెక్టర్ లేపినా లేవలేదు. అనుమానంతో శ్వాస చూడగా లేకపోవడంతో మృతి చెందినట్లు నిర్ధారించారు. గుండెపోటుతో మృతి చెంది ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి జేబులోని ఆధార్‌కార్డుపై ఉన్న నెంబర్‌కు ఫోన్ చేసి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతుడికి భార్య హనుమక్క, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

క్లబ్ రాజకీయాలు

- ఆలూరు కాస్మోపాలిటన్ క్లబ్ చుట్టూ రాజకీయ ఉచ్చు..!
- ఆధిపత్యం కోసం ఇద్దరు నేతల పట్టు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా క్లబ్ మారిందంటూ ఫిర్యాదు
- తాళాలు వేసిన పోలీసులు


మూతపడిన ఆలూరు కాస్మోపాలిటన్ క్లబ్

ఆలూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆలూరు పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్‌పై పట్టు కోసం ఇద్దరు అధికార పార్టీకి చెందిన నేతలు ప్రయత్నిస్తున్నారు. ఈనెల 3న నూతన కార్యవర్గం ఎంపికకు సమావేశం నిర్వహించాలని క్లబ్ అధ్యక్షుడు మాజీ మంత్రి సోదరుడు గుమ్మనూర్ జయరాం సోదరుడు శ్రీనివాసులు నిర్ణయం తీసుకున్నారు. బుధవారం క్లబ్ సభ్యులు, త్రీ సభ్య కమిటీ సభ్యులు ఆయనను కలిసి క్లబ్ సమావేశంపై చర్చించారు.

ఆలూరు కాస్మోపాలిటన్ క్లబ్‌లో సభ్యత్వం ఉండాలంటే బడా నేతల సిఫారసు అవసరం. గతంలో ఎన్నో ఏళ్లుగా ఈ క్లబ్ అధ్యక్షులుగా రిటైర్డ్ ఉద్యోగులు మాత్రమే వుండేవారు. ఆ తర్వాత రాజకీయ పలుకుబడి ఉన్న వాళ్లకే చైర్మెన్ అవకాశం దక్కుతూ వస్తున్నది. గతంలో మాజీ మంత్రి మారెప్ప, మాజీ ఎమ్మెల్యే మసాల ఈరన్న, మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైకుంఠం శ్రీరాములు, టీడీపీ నేత కుమార్ గౌడ్ కనుసన్నల్లో క్లబ్ కార్యవర్గం ఉండేది. ఆ తర్వాత ఎవరు ఎమ్మెల్యే అయితే వారిదే క్లబ్‌పై ఆధిపత్యం కొనసాగింది. గత వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు, జడ్పీటీసీ సభ్యుడు ఎరూరు శేఖర్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా కొనసాగారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో క్లబ్ కార్యవర్గాన్ని రద్దు చేసి త్రీమెన్ కమిటీను నియమించారు. ప్రస్తుతం అధికార పార్టీ నుంచి గుంతకల్ ఎమ్మెల్యేగా ఉన్న గుమ్మనూరు జయరాం సోదరుడు శ్రీనివాసులు క్లబ్‌పై పట్టు సాధించి తమకు అనుకూలమైన వారికి పదవులు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం శివ ప్రసాద్ సైతం క్లబ్ కార్యవర్గాన్ని ఇప్పట్లో నిర్వహించవద్దని పట్టుబడుతున్నారు. అధికారికంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి ప్రకటన అనంతరం కొత్త బాడీను ఎన్నిక చేసుకోవాలని తేల్చి చెబుతున్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల ఇబ్బందులు

ఆలూరు పట్టణంలో ఉన్న ఒకే ఒక క్లబ్‌కు రాజకీయ రంగు పులిమి తాళాలు వేయించడంతో రిటైర్డ్ ఉద్యోగులు కనీసం ఉదయం పేపర్ చదువుకొనే అవకాశం లేకుండా పోయింది. ప్రతి రోజూ క్లబ్‌కు వచ్చి పేపర్ చదువుకొని, క్యారమ్స్ ఆడి కాలక్షేపం చేసేవాళ్లమని అంటున్నారు. పోలీసులు, ఉన్నత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

క్లబ్‌కు తాళం

ఎంతో చరిత్ర ఉన్న ఆలూరు కాస్మోపాలిటన్ క్లబ్ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని, క్లబ్‌ను మూసివేయాలని ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం శివప్రసాద్ రెండు రోజుల క్రితం ఆలూరు ఎస్ఐ వెంకట నరసింహులును కలిసి ఫిర్యాదు చేశారు.. క్లబ్‌లో మద్యం సేవించినట్లు ఆధారాలను కి చూపించారు. అందువల్ల క్లబ్‌ను మూసివేయాలని ఎస్ఐకి పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్యకు ఫోన్ చేయడంతో ఆలూరు పోలీసులు తాళాలు వేశారు.

ఆ 14 మందిని మళ్లీ విచారించండి

(3వ పేజీ తరువాయి)

2014-25లో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా నాటి టీడీపీ ప్రభుత్వం పెద్దఎత్తున వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఈ పథకం అమల్లో మున్సిపాలిటీ పట్టణాల్లో డ్వాక్రా సంఘాలు, మెప్మా అధికా రులను కూడా భాగస్వాములను చేశారు. ఇదే అదనుగా భావించి మున్సిపల్ కమిష నర్లు సహా ఇంజనీర్లు, మెప్మా అధికారులు రాజకీయ నాయకులతో కుమ్మక్కై మరుగు దొడ్లు నిర్మించకుండానే నిర్మించినట్లు బిల్లులు చేసి భారీగా నిధులు స్వాహా చేశారనే ఆరోప ణలు అప్పట్లో వచ్చాయి. దీంతో ఆనాటి ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం



ఎమ్మినూరు పురపాలక సంఘం కార్యాలయం

అధికారులతో విచారణ చేయిం చింది. ఆదోని మున్సిపాలిటీ పరిధిలో మూడు దశల్లో నిర్మించిన 2,623 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ అధికారులు విచారణ చేశారు. తొలి దశలో 776 మరుగుదొడ్లకు మార్గదర్శకాలు పాటించకుండానే, ఎంబుక్ రికార్డు చేయకుం డానే చెల్లింపులు చేశారని గుర్తించారు. అంతే కాకుండా లబ్ధిదారుల నుంచి సమ్మతి లేఖ తీసుకోవడంలోనూ మార్గదర్శకాలు పాటించలేదని గుర్తించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఆనాటి కమిషనర్ ప్రత్యేక బ్యాంక్ ఖాతాను ఏర్పాటు చేయకుండా.. ఎస్ఎల్ఎఫ్ఎస్(డ్వాక్రా మహిళా సమాఖ్య)ల ఖాతాలకు బదిలీ చేసినట్లు గుర్తించారు.

మహిళా సమాఖ్యల్లో కమిషనర్ ఆన్‌లైన్ ద్వారా జమ చేసిన రూ.2.02 కోట్లు డ్రా చేసి వార్డు కౌన్సిలర్లకు అందజేస్తే.. వారు లబ్ధిదారులకు పూర్తిగా చెల్లించకుండా కొంత వరకు చెల్లించి స్వాహా చేశారని ప్రధాన ఆరోపణ. మహిళా సమాఖ్యలు కూడా మార్గ దర్శకాలను వక్రీకరించారని గుర్తించారు. ఎమ్మిగనూరు పట్టణంలో కూడా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ర్యాండ మ్‌గా 80 మరుగుదొడ్లను తనిఖీ చేశారు. ఇంజనీర్లు ఎంబుక్ రికార్డులు చేసినా.. గతంలో ఎప్పుడో నిర్మించిన పాత మరుగుదొడ్లకు ఎంబుక్ రికా ర్డులు చేసి నిధులు పక్కాదారి పట్టించారని గుర్తించారు. ఐహెచ్‌హెచ్ఎల్ నిబంధనలు ప్రకారం కొలతలు కూడా లేవు. వీటిని పరిశీలించకుండానే అప్పటి కమిషనర్ చెల్లింపులు చేశారు. నిర్దేశిత పరిమాణం పాటించలేదని విచారణలో నిగ్గుతేల్చారు.

విజిలెన్స్ అధికా రులు ఇచ్చిన రిపోర్ట్ మేరకు మున్సిపాలిటీ శాఖ ఉన్నతా ధికారులు ఆ శాఖ అనంతపురం ఆర్‌జేడీని శాఖ పరమైన విచారణకు (డిపార్ట్‌మెంట్ ఎన్‌క్వయరీ) ఆదేశించారు. అయితే.. ఈ భాగోతంలో మున్సిపల్ కమిషనర్ల పాత్ర నిర్ధారణ కాలేదని, ఇంజనీర్లు, ఇతర విభాగాల సిబ్బంది పాత్ర నిర్ధారణ అయ్యిందని ఆర్‌జేడీ ఇచ్చిన నివేదికపై స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సంతృప్తి చెందలేదని తెలుస్తున్నది. దీంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న 14 మంది అధికారులు, సిబ్బందికి తమ వాద నలు వినిపించేందుకు మరో అవకాశం కల్పి స్తూ గత నెల 29న మెమో జారీ చేశారని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగఫలితమే ఆంధ్ర రాష్ట్రం


పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఈవో, అధికారులు, ఉద్యోగులు

- జిల్లా పరిషత్ సీఈవో జి.నాసరరెడ్డి

కర్నూలు న్యూసిటీ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పొట్టి శ్రీరాములు త్యాగఫలితం వల్లే ఆంధ్రరాష్ట్రం ఏర్ప డిందని జడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి అన్నారు. శుక్రవారం జడ్పీలోని మినీ సమావేశభవనంలో 68వ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో భాషా ప్రతిప దికన ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రమన్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తమకు అన్యాయం జరుగుతోందంటూ నినదించిన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదన్నారు. అంతటి గొప్పవ్యక్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారులు సరస్వతమ్మ, జితేంద్ర, పుల్లయ్య, నాగేంద్రప్రసాద్, నాగరాజు, ఉద్యోగులు, తిరుమలేశ్వరరెడ్డి, సిద్ధారెడ్డి, సురేష్, పుష్పావతి, మాధవి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులకు అందుబాటులో అన్సర్ జ్యువెలర్స్




మాట్లాడుతున్న మంత్రి ఫరూక్, విజేత మహమ్మద్ రఫీకి కారు అందజేస్తున్న అన్సర్ జువెలర్స్ అధినేతలు అన్సర్, అమీర్

- లక్కీ విజేత ఎంపికలో మంత్రి ఫరూక్

నంద్యాల కల్చరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సామాన్యప్రజలకు అందుబాటులో కిస్నా డైమండ్స్, అన్సర్ జ్యువెలర్స్ సంస్థ ఉందని మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాలు ప్రాంగణంలో అన్సర్ జ్యువెలర్స్ అధినేతలు అన్సర్, అమీర్ బ్రదర్స్ ఆధ్వ ర్యంలో కిస్నాడైమం డ్స్ లక్కీ డిప్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి మా ట్లాడుతూ ఒకప్పు డు పెద్ద పట్టణాలలో మాత్రమే డైమండ్స్ ఆర్నమెంట్స్ అమ్మేవా రన్నారు. ప్రస్తుతం నంద్యాలలో అన్సర్ జువెలర్స్ సహకారంతో కిస్నా డైమండ్స్ లభించడం అభినందనీయమన్నారు. అన్స ర్ జ్యువెలర్స్ అధినేత అన్సర్ మాట్లాడుతూ తమ వద్ద రూ.5వేల నుంచి లక్షల రూపాయల వరకు డైమండ్, బంగారు ఆభరణాలు లభిస్తాయన్నారు. గత నెలలో ఏర్పాటుచేసిన గ్రాండ్ అన్సర్ జువెలర్స్- కిస్నా డైమండ్స్ ఎగ్జిబిషన్‌లో దాదాపు రూ.4 కోట్లకు పైగా వ్యాపారం జరిగిందన్నారు. అప్పుడు తమ వద్ద కొన్న కస్టమర్స్ లక్కీ కూపన్లు ఇచ్చామన్నారు. అనంతరం మంత్రి లక్కీ డిప్ ద్వారా విజేతను ఎంపిక చేశారు. నంద్యాలకు చెందిన మహమ్మద్‌రఫి (కూపన్ నెంబర్ 2110) అనే వ్యక్తి లక్కీడ్రాలో కారు బహుమతి గెలుచుకున్నాడు. విజేతకు కారును అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కిస్నా డైమండ్ రాయలసీమజోన్ ఇన్‌చార్జి మహబుబ్, విశ్వనాథరెడ్డి, చలంబాబు, కిస్నా డైమండ్స్ అన్సర్‌జ్యువెలర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ న్యూస్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి



అనిల్ కుమార్, చిన్నమునిస్వామి(ఫైల్)

వెల్దుర్తి, నవంబరు (ఆంధ్రజ్యోతి) 1: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన ఘటన శుక్రవారం వెల్దుర్తి మండలంలో చోటు చేసుకుంది. సి. బెళగల్ మండలం కొండాపురం గ్రామానికి చెందిన అనిల్ కుమార్ (32), చిన్నమునిస్వామి(39) బావా బావమరదులు.

అనిల్ కుమార్ సీఆర్పీఎఫ్ పోలీసుగా మణిపూర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన భార్యాపిల్లలు వెల్దుర్తిలో ఉంటున్నారు. సెలవుపై వెల్దుర్తికి వచ్చి పదిరోజులైంది. చిన్నమునిస్వామి నం ద్యాల జిల్లా డోన్‌లో నివసిస్తున్నాడు. విజ్ఞాన్ హైస్కూల్‌లో హెచ్ఎంగా పనిచేస్తున్నారు. వీరిరువురూ గురువారం టపాసులు తేవడానికి కర్నూలుకు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి వెల్దుర్తికి వస్తుండగా అల్లుగుండు స్టేజ్ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న డివైడర్ (ఇనుపరాడ్లు)ను బలంగా ఢీ కొట్టింది. హెల్మెట్‌లు లేకపోవడంతో ఇద్దరి తలలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. రాత్రి 9 గంటల సమయంలో కుటుంబసభ్యులు ఫోన్ చేస్తే రిప్లై లేక ఆందోళనకు గురయ్యారు. ఉదయం పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాములు పోలీసులకు సమాచారం చేరవేశారు. అనిల్ కుమార్ భార్య సువర్ణమ్మ, చిన్నముని స్వామి భార్య వాణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను వెల్దుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనిల్ కుమార్‌కు, చిన్నమునిస్వామికి ఇద్దరు సంతానం ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● పాణ్యం, నందికొట్కూరు, శ్రీశైలం ఎమ్మెల్యేలు గౌరు చరిత, గిత్తా జయసూర్య, బుడ్డా రాజశేఖరరెడ్డి ● పేదలకు గ్యాస్ సిలిండర్ల పంపిణీ





పాణ్యంలో గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత, నందికొట్కూరులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య, ఆత్మకూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

పాణ్యం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్‌ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం దీపం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్‌లను దీపావళి కానుకగా ఇచ్చారు. మొట్టమొదట దీపం పథకాన్ని గతంలోనే టీడీపీ ప్రవేశపెట్టిందన్నారు. ప్రస్తుతం ఏటా మూడు సిలిండర్‌లను ఉచితంగా అందిస్తున్నామన్నారు. మొదటి సిలిండర్‌కు మార్చి నెలా ఖరు వరకు సమయం ఉంటుందన్నారు. పొదుపు గ్రూపులను అభివృద్ధి చేసిన చంద్రబాబు మహిళల కోసం మరింత కృషి చేస్తున్నారన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ వైసీపీ అధికారం లోకి వస్తూనే గ్యాస్ ధరలు పెంచారన్నారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని నాయకులు రాష్ట్రాన్ని పాలించిన ఖర్మ మనకు పట్టిందన్నారు. వైసీపీ జెండా రంగులతో కనబడుతున్న వ్యవసాయ కార్యాలయ రంగును మార్చాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌ను మల్లెల కోరారు. అనంతరం పొదుపు మహిళా గ్రూపులకు రూ.32.50 లక్షల రుణాల చెక్కులను అందజేశారు. మండలంలో 13,360 గ్యాస్ కనెక్షలు ఉండగా దీపం పథకం కింద 4652 ఉన్నట్లు తహసీల్దారు నరేంద్ర నాథరెడ్డి తెలిపారు. ఎంపీపీ ఉశేన్‌బీ, టీడీపీ మండల కన్వీనర్ జయరామిరెడ్డి, సీఐ కిరణ్‌కుమార్ రెడ్డి ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు రంగరమేష్, బాస్కర రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందికొట్కూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళ పక్షపాతి అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని జైకిసాన్ పార్కులో దీపం-2 ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చంద్రబాబు 1999 ఎన్నికల్లో గెలిచాక కట్టెల పొయ్యితో బాధపడుతున్న మహిళలకు దీపం కనెక్షన్ కింద గ్యాస్ కనెక్షన్‌లను ఇప్పించి పేద మధ్యతరగతి మహిళలు సహితం గ్యాస్ వినియోగానికి శ్రీకారం చుట్టిన ఘనత బాబుకే దక్కుతుందన్నారు. 2024లో ముఖ్యమంత్రి అయిన తర్వాత పేద ప్రజలను మొదలుకొని ఉద్యోగుల వరకు దూరదృష్టితో అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్నారన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ బేబి, ఎంపీడీవో శర్మ, కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డి, చిన్న రాజు, టీడీపీ నాయ కులు ముర్తుజావలి, షకీల్ అహ్మద్, లాయర్ జాకీర్, జమీల్, అబ్దుల్లా, వనజ, మీనాక్షి, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఐదేళ్ల వైసీపీ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని తప్పులు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆత్మకూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో దీపం -2.0 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళల్లో చైతన్యం తీసుకొచ్చింది చంద్రబాబేనని చెప్పారు. దీపం పథకం ద్వారా ఆనాడు మహిళల కష్టాలను తీర్చిన చంద్రబాబు నేడు దీపం-2.0 పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లను సైతం ఉచితంగా అందించి అండగా నిలిచారని గుర్తుచేశారు. అనంతరం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. తహసీల్దార్ రత్నరాధిక, ఎంపీడీవో సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, డీటీ మనోహర్, సివిల్ సప్లయ్ డీటీ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు వంగాల శివరామిరెడ్డి, తిరుపమయ్య, వేణుగోపాల్, శివప్రసాద్ రెడ్డి, అబ్దుల్లాపురం బాషా, గౌస్ లాజం ఉన్నారు.

'పేదలకు అండ ఎన్టీఆర్ భరోసా పింఛన్'

పగిడ్యాల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు అండ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అని నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. మండలంలోని ప్రాతకోట గ్రామంలో శుక్రవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై అందజేశారు. ఎంపీడీవో సుమిత్రమ్మ, మండల కన్వీనరు పలుచాని మహేశ్వరరెడ్డి, సర్పంచ్ శేషమ్మ, టీడీపీ నాయకులు నాగేషులు, వెంకటరెడ్డి, టి.శ్రీను, బాలీశ్వరు గౌడ్, వెంకటేశ్వర్లు, ఎస్. రమణ, కర్ణ, స్కూల్ కమిటీ ఛైర్మన్ బాబు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

● లక్ష్మాపురం గ్రామానికి చెందిన సూర్యనారాయణగౌడ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య శుక్రవారం అందజేశారు. సూర్యనారాయణ గౌడ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. రూ.85 వేలు మంజూరు కావడంతో బాధితుడికి అందజేశారు. టీడీపీ నాయకులు గోవింద్, మద్దిలేటి గౌడ్, షమిన్, భూషిగౌడ్, అయ్యన్న ఉన్నారు.

'పింఛన్ సక్రమంగా అందేలా చర్యలు'

మహానంది: జిల్లా వ్యాప్తంగా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పంచాయతీ అధికారి జమీవుల్లా తెలిపారు. మహానంది మండలం మహానంది లో శుక్రవారం ప్రారంభమైన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మహానంది, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చే దీపం పథకం ప్రారంభించడంతో మండలంలో సంబరాలు చేసుకున్నారు. మహానందిమండలంలోని బుక్కాపురం శ్రీనగరం, మహానంది గ్రామాలలో మహిళలుకేక్ కట్‌చేసి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పేద మహిళల జీవితాల్లో సీఎం చంద్ర బాబు దీపం వెలుగులు నింపారని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. యూనిట్ ఇన్‌చార్జి కాకర్ల శివ, మండల టీడీపీ నాయకులు శివ శంకర్, గడ్డం హరి, నాగరాజు, పొదుపు సంఘం నాయకురాలు ప్రమీల, రత్నమ్మ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబు చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

'టీడీపీలోనే కార్యకర్తలకు సముచిత స్థానం'

నంద్యాల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీలోనే ఆ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు, సముచిత స్థానం ఉంటుందని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు గుండ్రాతి శేషాద్రి గౌడ్ అన్నారు. నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌గౌడ్ తిరుమల-తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా జిల్లా గౌడ సంఘం నాయకులు శుక్రవారం మల్లెల రాజశేఖర్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. పార్టీని నమ్ముకున్న వారిని అధిష్టానం విస్మరించదని శేషాద్రిగౌడ్ అన్నారు. తనకు టీటీడీ పాలకమండలి సభ్యుడిగా అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు మల్లెల రాజశేఖర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రమణ, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

జూపాడుబంగ్లా, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని పి.లింగాపురం, పారుమంచాల గ్రామాల్లో సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని బాధితులకు అందజేవారు. పి. లింగాపురం గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళకు రూ. 5.85 లక్షలు, పారుమంచాల గ్రామానికి చెందిన రిజ్వానా అనే మహిళకు రూ. 1.45 లక్షల చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. టీడీపీ నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్లుయాదవ్, గిరీశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, రవికాంత్, గోవిందరెడ్డి, వెంకట రమణ నాయుడు, ఓంకార్‌రెడ్డి, చక్రవర్తి, పారుమంచాల సర్పంచ్ ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆకాశ దీపోత్సవం

మహానంది, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కామేశ్వరీదేవి సహితమహానందీశ్వరస్వామివార్లకు ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆకాశదీపాన్ని వెలిగించారు. కార్యక్రమంలో ఏఈవో మధు, సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, వేదపండితుడు రవిశంకర అవధాని పాల్గొన్నారు.



ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు

స్వామి, అమ్మవార్లకు ఊయల సేవ

శ్రీశైలం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మహాక్షేత్రంలో లోకకల్యాణార్థం శుక్రవారం స్వామి, అమ్మవార్లకు ఊయలసేవను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాగణపతి స్వామికి పూజలు జరిపించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఊయలలో ఆశీనులనుజేసి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు జరిపారు. అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్ర నామపూజలు, స్వామివారికి సహస్రనామార్చన నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు.

అంకాలమ్మకు పూజలు: శ్రీశైల క్షేత్ర గ్రామదేవత అంకాలమ్మకు శుక్రవారం లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ విశేష పూజలను దేవస్థానం నిర్వహించింది. ఈ పూజల్లో భాగంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అలంకరణ, కుంకుమార్చన నిర్వహించారు.

ఆకట్టుకున్న నిత్యకళారాధన: శ్రీశైల దేవస్థానం ధర్మపథంలో భాగంగా నిర్వహిస్తున్న నిత్యకళారాధన కార్యక్రమంలో శుక్రవారం సాయంత్రం రాజమండ్రికి చెందిన విభూధి లోవరాజు బృందంచే దక్షయజ్ఞం బుర్రకథ, కార్యక్రమాంలో భాగంగా కాకినాడకు చెందిన శ్రీరాం ప్రసాద్ శివలీలలు కంజరాకథ ఏర్పాటు చేసింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అమావాస్య పూజలు

మిడుతూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని రోళ్లపాడు అభయ అరణ్యంలో వెలసిన బరక సంజీవరాయ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా అలగనూరు గ్రామ ప్రజలు హోమం, అభిషేకాలు ఆలయ పురోహితుడు నరహరి శర్మ వేద ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిమ్మాపురం, భైరాపురం, చెరుకుచెర్ల, తలముడిపి, రోళ్లపాడు, జలకనూరు, సుంకేసుల, మిడుతూరు, పారుమంచాల తదితర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అలగనూరు గ్రామస్థులు అన్నదానం ఏర్పాటు చేశారు. అమావాస్య సందర్భంగా మిడుతూరు గ్రామ సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ వద్ద ఉన్న బాలాంజనేయ స్వామికి పూజారి మధు పూజలు చేశారు.

ఆత్మకూరు రూరల్: ఆత్మకూరులోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో, శ్రీపతిరావుపేట గ్రామ శివారులో వెలిసిన పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆయా ఆలయ పురోహితులు అనిల్‌కుమార్ శర్మ, వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆంజనేయస్వామి వారికి నవవిధ అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు.

భక్తిశ్రద్ధలతో స్వాతి వేడుకలు

నంద్యాల కల్చరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): నంద్యాల తెలుగుపేటలో వెలసిన మద్దులేటి లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో స్వామివారి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శుక్రవారం స్వామివారికి పంచామృత అభిషేకం, స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఆలయ అర్చకులు రామ్మూర్తి వస్త్రాలు, పూలమాలలతో అలంకరించి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి ఇచ్చారు.

అమ్మవారికి కుంకుమార్చన

నంద్యాల కల్చరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): నంద్యాల సంజీవనగర్ కోదండరామాలయంలో దీపావళి పర్వదిన సందర్భంగా గురువారంభగవత్ సేవా ప్రాంగణంలో వెలసిన లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక అలంకారం చేసి పూజలు నిర్వహించారు. లక్ష్మీదేవి ఆలయంలో ఉదయం పంచామృతాభిషేకం, లక్ష్మీనారాయణ హృదయ హోమం లోక కళ్యాణం కోసం నిర్వహించారు. రామాలయంలోని లక్ష్మీదేవికి కుంకుమార్చన నిర్వహించారు. భగవత్ సేవాసమాజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం



భక్తులకు ప్రసాదం అందజేస్తున్న పర్యవేక్షకుడు

శ్రీశైలం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): శ్రీశైల దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన వంశీ వికాస్ అనే భక్తుడు రూ.లక్ష విరాళాన్ని పర్యవేక్షకుడు సి.మధుసుదన్ రెడ్డికి అంద జేశారు. దాతకు దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రం, ప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

కొలనుభారతిలో క్షుద్రపూజలు?



కాలభైరవుడి విగ్రహం ముందు ఉంచిన వస్తువులు

కొత్తపల్లి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): నల్లమల అరణ్యంలోని కొలనుభారతి పుణ్యక్షేత్రంలో గురువారం అమావాస్య రోజు అర్ధరాత్రి క్షుద్రపూజలు జరిగినట్లు తెలుస్తోంది. నంద్యాలకు చెందిన కొందరు వ్యక్తులు కొలనుభారతి క్షేత్ర పరిధిలో ఉన్న సప్తశివాలయాల వెనుక భాగంలోని వేపచెట్టు కింద కొలువైన కాలభైరవుడి ముందు క్షుద్రపూజలు చేసినట్లు సమాచారం. క్షేత్రానికి చెందిన ఓ పురోహితుడు, ఓ సిబ్బంది పాత్ర ఉన్నట్లు తెలిసింది. కాలభైరవుడి ముందు నైవేద్యం పెట్టి అందులో పసుపు, కుంకుమ చల్లి గుమ్మడికాయలు పగులకొట్టి పూజలు చేశారు. ఈ విషయం సమీపంలో ఉన్న ఓ గిరిజనుడికి తెలియడంతో అతనికి ఎవరికి చెప్పవద్దని కొంత నగదును ముట్టజెప్పినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఆలయ ఇన్‌చార్జి ఈవో రామలింగారెడ్డిని వివరణ కోరగా.. తనకు ఇప్పుడే సమాచారం తెలిసిందని, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

'రీసర్వే తప్పులను సరి చేస్తాం'

బండిఆత్మకూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): భూ రీసర్వేలో జరిగిన తప్పిదాలనన్నింటిని త్వరలోనే సరిచేస్తామని తహసీల్దార్ ఆల్ఫ్రెడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దదేవళాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచ్ పెద్దన్న, సర్వేయర్లు రవీంద్రపాల్, పర్వీన్, అక్రమ్, వీఆర్వో రామకృష్ణుడు, డిప్ రామలింగం, ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పెద్దస్వామి పాల్గొన్నారు.

'పెండింగ్ వేతనాలు చెల్లించాలి'

ఆత్మకూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, నాయకులు రజాక్, రామ్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ అలాగే గుర్తింపు కార్డులు, శానిటేషన్ పరికరాలు, ప్రమాద బీమా, ఈఎస్ఐ వర్తింపజేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళి



నివాళి అర్పిస్తున్న కాకరవాడ చిన్నవెంకటస్వామి

నందికొట్కూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పూలమాల వేసి నివాళి అర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, టీడీపీ పట్టణాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, ముర్తుజావళి, గిరి, నిమ్మకాయల మోహన్, నిమ్మకాయల రాజు, మీనాక్షి తదితర నాయకులు పాల్గొన్నారు.

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.కాకరవాడ చిన్నవెంకటస్వామి, ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ సుకూర్‌లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.టీడీపీ నాయకులు కృష్ణమూర్తి శెట్టి, ఆవాజ్ కమిటీ మాజీ అధ్యక్షులు ముజీఫ్, జంగాలపేట పరిగ సుంకన్న, అలిబేగ్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల క్రైం: ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని రిటైర్డ్ జిల్లా జడ్జి కాశిభట్ల శివప్రసాద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా.మధుసూదన్‌రావు పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ నేషనల్ యూనిటీ డేను పురస్కరించుకొని శుక్రవారం నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ అటానమస్ కళాశాలలో సదస్సు ఏర్పాటు చేశారు. రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య, మేనేజర్ ప్రగతిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు..



నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

నంద్యాల కల్చరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): అమరజీవి పొట్టి శ్రీరాములుకు నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భవనాశి నాగమహేష్ అధ్యక్షతన నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నంద్యాల సంజీవనగర్‌గేట్‌వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్‌లాల్, ఆర్యవైశ్యసంఘం జిల్లా కార్యదర్శి బింగుమల్ల శ్యామ్‌సుందర్ గుప్తా, సముద్రాల పాండురంగయ్య, సముద్రాల కుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరలు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

వెలుగోడు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): వెలుగోడు పట్టణ స్టార్‌యూత్ అసోసియేషన్, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్టార్‌యూత్ అసోసియేషన్ సీఈవో హసన్, రామలింగారెడ్డి తెలిపారు శుక్రవారం వారు మాట్లాడుతూ స్థానిక జడ్పీ హైస్కూల్‌లో షుగర్, స్త్రీల సంబంధిత వ్యాధులకు సంబంధించి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రైలు కింద పడి మహిళ ఆత్మహత్య

నంద్యాల క్రైం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): నంద్యాల రైతునగరంలోని శిల్పానగర్‌కు చెందిన రత్నమ్మ (46) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. శ్రీనివాసులు, రత్నమ్మ దంపతులకు కుమారుడు జయరామ్ ఉన్నాడు. కుమారుడు మద్యానికి బానిసై రోజూ తల్లితో ఘర్షణ పడేవాడు. ఈ క్రమంలో గురువారం మద్యం తాగివచ్చిన కుమారుడిని తల్లి మందలించింది. దీంతో మద్యం మత్తులో కుమారుడు తల్లిని దుర్భాషలాడాడు. మనస్తాపానికి గురైన రత్నమ్మ రైల్వే స్టేషన్ సమీపంలోని బొగ్గులైన్‌వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్ఐ జలీల్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ గదికి తరలించారు. రత్నమ్మ భర్త శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ తెలిపారు.

పాముకాటుతో బాలుడి మృతి

పాములపాడు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని మిట్టకందాలలో పాముకాటుతో మహిధర్(8) మృతి చెందాడు. గ్రామానికి చెందిన బోయ బాలేసు, మాధవి దంపతులు కుమారుడు, దీపావళి పండుగ సందర్భంగా గురువారం తమ ఇంటివద్ద బాణసంచా కాల్చి, మిగిల్చిన బాణాలను శుక్రవారం ఉదయం కాల్చడానికి ఇంటినుండి బయటకు వస్తుండగా మెట్లవద్ద పాము కరిచింది. బాలుడు ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పాడు. చూడగా కాలుపై నాలుగు కాట్లు ఉన్నాయి దీంతో అక్కడకు చేరుకొని పాముకోసం వెతకగా కనబడలేదు. చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు.

పేకాటరాయుళ్ల అరెస్టు

పాములపాడు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పాములపాడు మండలం బానుముక్కల గ్రామ శివారులోని నల్లమల అటవీ ప్రాంతంలో శుక్రవారం పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. సీఐ సురేశ్ కుమార్‌రెడ్డితో ఆధ్వర్యంలో దాడులు చేసినట్లు ఎస్ఐ సురేశ్‌కుమార్ తెలిపారు. పదిమందిని అరెస్టు చేయగా మరో తొమ్మిది మంది పరారీలో ఉన్నట్లు చెప్పారు. ఆత్మకూరుకు చెందిన ఓ వ్యక్తి, కరివేనకు చెందిన ఓ వ్యక్తి ఆధ్వర్యంలో పేకాడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఆత్మకూరు మండలంలోని వెంకటాపురానికి చెందిన ఓ వ్యక్తి, సిద్దాపురం గ్రామానికి చెందిన నలుగురు, పాములపాడు, ఇస్కాల గ్రామాలకు ముగ్గురు, వెలుగోడు మండలం గుంతకందాలకు చెందిన ఓ వ్యక్తి, బండి ఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామానికి చెందిన ఒకరిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.75 వేల నగదు, ఎనిమిది సెల్‌ఫోన్‌లు, నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మరో తొమ్మిది మంది పరారీలో ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్ఐ నారాయణరెడ్డి, ప్రత్యేక పోలీసులు పాల్గొన్నారని తెలిపారు

'ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిద్దాం'

ఆత్మకూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాలమాదిగలను వర్గీకరణ పేరుతో విభజించి బానిసలుగా మార్చే ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకటరావు అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. డిసెంబరు 14వ తేదీన అనంతపురం నగరంలో జరిగే మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు శీలం శేషు, మురహరి మల్లయ్య, మల్లె ఎలీషా, కేశవులు, సుధాకర్, చింతలయ్య వెలుగోడు సర్పంచ్ జయపాల్, మాజీ ఎంపీపీ వెంకటరమణ ఉన్నారు.

'ఉద్యమాలకు సిద్ధం కావాలి'

నందికొట్కూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కుల కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం నందికొట్కూరు మార్కెట్ యార్డులో హమాలీ కార్మికుల శాఖ మహాసభ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శాఖ మహాసభ కిసాన్ పార్కులో డి.పరమేష్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం మార్కెట్ యార్డులో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన గోదాములను పరిశీలించారు. మండల నాయకుడు గోపాలకృష్ణ, సీపీఎం నాయకులు పక్కీర్ సాహెబ్, నాయకులు పరమేష్, మద్దిలేటి, కృష్ణ, నాగన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఆర్డీవోగా నాగజ్యోతి బాధ్యతలు

ఆత్మకూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు ఆర్డీవోగా దాసిరెడ్డి నాగజ్యోతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఆర్డీవోగా పనిచేసిన మిరియాల దాసు అక్టోబరు 31న బదిలీ కావడంతో ఆయన స్థానంలో ప్రకాశం జిల్లాలోని పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ ఆర్అండ్ఆర్ యూనిట్ కంభం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నాగజ్యోతిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది, డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహసీల్దార్లు ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిని ఆర్డీవో జ్యోతి ఆత్మకూరులోని టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.




బాధ్యతలు స్వీకరిస్తున్న ఆర్డీవో నాగజ్యోతి

శిథిలావస్థలో పశువైద్యశాల భవనాలు



మద్దూరులో దెబ్బతిన్న పశువైద్యశాల భవనం

చాగలమర్రి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దూరు, చాగలమర్రి పశువైద్యశాల భవనాలు శిథిలావస్థకు చేరాయి. పైకప్పు దెబ్బతిని కడ్డీలు బయటపడ్డాయి. దెబ్బతిన్న భవనాలలోనే పశువైద్యులు, సిబ్బంది భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. మద్దూరు వైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. 40 ఏళ్ల క్రితం నిర్మించిన భవనం కావడంతో పైకప్పు దెబ్బతింది. చిన్నపాటి వర్షానికే భవనం లోపల ఉన్న మందులు తడిచి దెబ్బతింటున్నాయి. కిటికీలు, వాకిళ్లు తుప్పుపట్టాయి. గోడలు బీటలువారి కూలేలా ఉన్నాయి. నూతన భవనాలను నిర్మించాలని అనేక సార్లు అధికారులను కోరినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని సిబ్బంది, రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనాలు నిర్మించాలని కోరుతున్నారు.



దెబ్బతిన్న కిటికీలు, వాకిళ్లు



బీటలు వారిన గోడలు

ఇంకుడు గుంతల పనులు వేగవంతం చేయండి



మాట్లాడుతున్న ఏపీడీ సాంబశివరావు

ఉయ్యాలవాడ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఇంకుడు గుంతల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని బనగానపల్లె డివిజన్ ఉపాధి ఏపీడీ సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఉపాధి టీఏలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 8 మండలాల్లో 8000 ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయటమే లక్ష్యమన్నారు. వీటిలో 3500 గుర్తించామలన్నారు. 2000 ప్రతిపాదించామని ఆయన తెలిపారు. అలాగే 200 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా డిసెంబర్ 12 నాటికి ఈ పనులను వంద శాతం పూర్తి చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమమహేశ్వరరావు, ఏపీవో రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఒంటెద్దు బండి పోటీలు



చాగలమర్రిలో ఒంటెద్దుబండి పోటీలను ప్రారంభిస్తున్న ఏఎస్ఐ నబీసాహెబ్

చాగలమర్రి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలో సత్యమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన ఒంటెద్దుబండి రాతిదూలం పోటీలలో ఏఎస్ఐ నబీసాహెబ్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు గురువారం ప్రారంభించారు. నిర్వాహకులు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలకు చెందిన 15 వృషభాలు పాల్గొన్నాయని అన్నారు. ఈ పోటీల్లో నంద్యాల, ప్రొద్దుటూరు, కడప జిల్లాలకు చెందిన ఎద్దులు పాల్గొన్నాయి. మొదటి స్థానంలో నిలిచిన ఎద్దు యజమాని ప్రొద్దుటూరుకు చెందిన లోకేశ్‌కు రూ.10 వేలు, రెండో స్థానంలో మైదుకూరుకు చెందిన రాధాకృష్ణకు రూ.7 వేలు, మూడో బహుమతి నాగేంద్ర(ప్రొద్దుటూరు)కు రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు'

కొలిమిగుండ్ల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ స్థలాలను ఇష్టానుసారంగా ఆక్రమించి, నిర్మాణాలు చేపడితే చర్యలు చేపడతామని తహసీల్దార్ బాలీశ్వరరెడ్డి హెచ్చరించారు. తాడిపత్రి రహదారిలో ఇటిక్యాల రెవెన్యూ పరిధి సర్వేనెంబర్- 112-ఏ లో ఎన్‌హెచ్-554డి పక్కనే చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని తహసీల్దార్ శుక్రవారం పరిశీలించారు. ఆక్రమదారుడికి ఇప్పటికే నోటీసులు అందజేశామని, నిబంధనలు అతిక్రమించి, నిర్మాణం కొనసాగిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

'12వ పీఆర్సీని అమలు చేయాలి'

కోవెలకుంట్ల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : 12వ పీఆర్సీ తక్షణమే అమలు చేయాలని పీఆర్సీ అమలు అయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కోవెలకుంట్లలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు 2023 జూలై 1వతేదీ నుంచి 12వ పీఆర్సీ అమలు చేయాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల 11వ పీఆర్సీలో ఉద్యోగ ఉపాధ్యాయులు పూర్తిగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం స్పందించి 12వ పీఆర్సీ అమలు చేయాలని కోరారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

ప్యాపిలి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యత పాటించాలని డిప్యూటీ డీఈవో సుధాకర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని వెంగళాంపల్లి, ప్యాపిలి బాలుర ఉన్నత పాఠశాలల్లోని భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ భోజనంలో మెనూ, నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలన్నారు. పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వరనాయక్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

చాగలమర్రి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని భూమానగర్, గుంతపాలెం వీధులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించేందుకు రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా, పీఆర్ డీఈ వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయా వీధులలో రహదారులు, మురికి కాలువలను పరిశీలించారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ కొండారెడ్డి, టీడీపీ నాయకులు మౌలాలి, మహమ్మద్, నాగూర్‌వలి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

తుండ్లవాగు రిజర్వాయర్‌లో మృతదేహం

రుద్రవరం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : నల్లమలలోని తుండ్లవాగు రిజర్వాయరులో సుమారు 70 ఏళ్ల వయసు ఉన్న వ్యక్తి మృతదేహం లభించినట్లు ఎస్ఐ వర ప్రసాద్ శుక్రవారం తెలిపారు. మృతుడి గురించిన వివరాలు తెలిస్తే 9121101171లను సంప్రదించాలని ఆయన కోరారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



పటేల్ చిత్రపటం దగ్గర నివాళులు అర్పిస్తున్న పోలీసులు, వృద్ధులు

ప్యాపిలి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గురువారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని వయోవృద్ధుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు శ్రీనివాసులు, మురళి, వయోవృద్ధుల సంఘం నేతలు శ్యాంసన్, ఎం బాబా సాహెబ్, మాబుసాహెబ్ పాల్గొన్నారు.

జగన్‌పై మంత్రి బీసీ ఫైర్



కలుగొట్లలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛను అందిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

కోవెలకుంట్ల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే జగన్ చిచ్చుపెడుతున్నారని రోడ్లు భవనాల శాఖమంత్రి బీసీ జనార్దనరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కోవెలకుంట్ల మండల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ జనార్దనరెడ్డి హాజరై పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాల అమలు కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్, వైఎస్ షర్మిల ఆస్తుల వివాదం వెనుక చంద్రబాబు పాత్ర ఉందంటూ వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలకు మంత్రి ఘాటుగా స్పందించారు.

కూరగాయల వ్యాపారితో బీసీ మాటామంతి

మినరల్ వాటర్ ప్లాంటు పక్కనే ఉన్న కూరగాయల బంకు వద్ద మంత్రి బీసీ చేరుకుని కూరగాయల ధరలు అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం ఎలా ఉందని క్యారెట్ తింటూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

సమస్య పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం

కలుగొట్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మంత్రి బీసీ జనార్దనరెడ్డిని గ్రామ టీడీపీ నాయకుడు అర్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు రైతులు కలిసి వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం జొళదరాశి ప్రాజెక్టుకు 366 ఎకరాలు పాస్ చేసిందని, కానీ ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, ఈవోపీఆర్డీ ప్రకాశ్‌నాయుడు, తహసీల్దారు పవన్‌కుమార్‌రెడ్డి, ఎంఈవోలు వెంకట్రామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గడ్డం నాగేశ్వర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సౌదరిదిన్నె సుబ్బారెడ్డి, అమడాల మద్దిలేటి, కలుగొట్ల జగదీశ్వర్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, డీఎస్పీ రవికుమార్, సీఐ రమేశ్‌బాబు, ఎస్ఐలు మల్లికార్జునరెడ్డి, రమణయ్య, భూపాలుడు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి - మంత్రి

బనగానపల్లె: రైతులు, ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నంద్యాల (డీఆర్‌వో) జిల్లా రెవిన్యూ అధికారి బెజ్జం పులయ్యను రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కోరారు. నూతన డీఆర్‌వోగా పదవీ బాధ్యతలు చేపట్టిన నంద్యాల డీఆర్‌వో బెజ్జం పుల్లయ్య రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దనరెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి మాట్లాడుతూ రైతులు, రెవిన్యూ సమస్యలకు సంబంధించి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధవహించాలని డీఆర్‌వోకు మంత్రి సూచించారు.

భూకబ్జాలను బయట పెడతాం

- గత వైసీపీ పాలనలో ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం
- డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి



డోన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో డోన్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను పెద్ద ఎత్తున కబ్జా చేశారని, వారి బాగోతాన్ని బయట పెడుతామని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. భూకబ్జాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ అని ఎన్నికల ముందు చంద్రబాబు ప్రతిపక్షనేతగా ఇచ్చిన హామీలను పింఛన్లను రూ.4వేలకు పెంచారని, దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు పేదలకు ఇస్తామన్నారు. నిరుద్యోగ యువత జీవితాలకు భరోసా కల్పించేలా ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. త్వరలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. గత వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా డోన్ ప్రాంతంలో భూకబ్జాలకు పాల్పడ్డారని విమర్శించారు. అవినీతికి అవకాశం లేకుండా పాలన అందిస్తున్నామని అన్నారు.

● అభివృద్ధిలో డోన్‌ను ఆదర్శంగా నిలుపుతాం

డోన్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతామని ఎమ్మెల్యే కోట్ల ప్రకటించారు. డోన్ పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పట్టణ సుందరీకరణ తదితర అభివృద్ధి పనులకు రూ.60 కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు. నియోజకవర్గంలోని బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లోనూ రోడ్ల అభివృద్ధికి మరో రూ.140 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశామని, సీఎం చంద్రబాబును కలిసి త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తామన్నారు. జనవరి నాటికి ఇంటింటికి కొళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్నారు.

మహిళల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

మహిళల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయం గా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారనీ డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని షాదీఖానాలో దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను ఎమ్మెల్యే కోట్ల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారన్నారు. అర్హులైన పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలను త్వరలో అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ సర్పంచ్ కేశవయ్యగౌడు, డోన్ తహసీల్దార్ నాగమణి, ఎంపీడీవో వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు ఓబులాపురం శేషిరెడ్డి, ఓంప్రకాష్, భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ రాజా విజయకుమార్, బీజేపీ డోన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్డె మహారాజ్, జనసేన నాయకులు బ్రహ్మం పాల్గొన్నారు.

● పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం డీఎస్పీ శ్రీనివాసులతో కలిసి ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. కుమ్మరి లక్ష్మీదేవికి రూ.4 లక్షల చెక్కును, చౌట అలివేలికి రూ.45వేల చెక్కును, కోట్ల లక్ష్మీదేవికి రూ.1.59లక్షల చెక్కును, మినమనూరి సుమలతకు రూ.1.25లక్షల చెక్కును, వి.రాముకు రూ.1.22లక్షల చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

వాహనాల తనిఖీ

ఉయ్యాలవాడ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఉయ్యాలవాడ బస్టాండ్ సమీపంలో శుక్రవారం ఆళ్లగడ్డ రూరల్ సీఐ కంబగిరి రాముడు వాహనాల తనిఖీ చేశారు. వాహనదారుల వాహనాలకు ధ్రువ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. రిజిస్ట్రేషన్‌లు, ట్యాక్సులు, రూట్ పర్మిట్, ఇన్సూరెన్స్‌లు లేని వాహనాలను నడపరాదన్నారు. ధ్రువ పత్రాలు లేకుంటే వాహనాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఆర్థిక సాయం

సంజామల, నవంబర్ 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని గిద్దలూరు గ్రామానికి చెందిన యానాది చిన్న వెంకటేశ్వర్లు గత నెల 21న అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ మండల ఇన్‌చార్జి బత్తుల వెంకట ప్రతాప్ రెడ్డి శుక్రవారం ఆయన నివాస గృహంలో మృతుడి దశ దినకర్మలకు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి బత్తుల వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం మృతుడి కుమారుడు బాలుకు రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

అహోబిలంలో స్వాతి వేడుకలు



ఆళ్లగడ్డ(శిరివెళ్ల), నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : అహోబిలంలో నారసింహుడి జన్మ నక్షత్రమైన స్వాతి సందర్భంగా అర్చకులు శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. దిగువ అహోబిలంలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత ప్రహ్లాదవరదస్వామి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా కల్యాణం, సుదర్శన హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

డోన్‌లో ఘనంగా దీపావళి వేడుకలు



పండుగ వేడుకల్లో ధర్మవరం కుటుంబం

డోన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): డోన్ పట్టణంలో దీపావళి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి ఇంట్లో దీపావళి సంబరాలు చేసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సుబ్బారెడ్డి టపాసులు పేల్చి వేడుకలు జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఈ దీపావళి రాష్ట్ర ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని ఈ సందర్భంగా సుబ్బారెడ్డి అన్నారు.

టీడీపీ నాయకుడికి పరామర్శ



రుద్రవరంలో పోలా గురుమూర్తిని పరామర్శిస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోగిశెట్టి

రుద్రవరం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : రుద్రవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పోలా గురుమూర్తిని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోగిశెట్టి నరసింహారావు శుక్రవారం పరామర్శించారు. అక్టోబరు 26న రాత్రి టీడీపీ నాయకుడు పోలా గురుమూర్తి భార్య మాజీ ఎంపీపీ పోలా సత్యవేణమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామానికి చేరుకుని ధైర్యంగా ఉండాలని గురుమూర్తికి చెప్పారు. కార్యక్రమంలో క్రిష్ణమూర్తి, టీడీపీ నంద్యాల పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి కొమ్మలపాటిరావు, శ్రీను, వెంకటేశ్వర్లు ఉన్నారు.

మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డలో సిలిండర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ(శిరివెళ్ల), నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. పట్టణంలోని పురపాలక భవన ఆవరణలో శుక్రవారం నిర్వహించిన దీపం-2 కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ఆమె లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులకు సిలిండర్లు పంపిణీ చేశారు. దివంగత నాయకురాలు, తల్లి శోభా నాగిరెడ్డి జయంతి రోజు ఆళ్లగడ్డలో నూతన పరిశ్రమను ప్రారంభించడంతో పాటు 2 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, కౌన్సిలర్లు హుసేన్ బాషా, మల్లీశ్వరి, రాధమ్మ, మహబూబ్ బాషా, గురుమూర్తి, టీడీపీ నాయకులు జాఫర్ రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, జనసేన, బీజేపీ నాయకులు మైలేరి మల్లయ్య, బోరెడ్డి లక్ష్మీరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే గ్రామసభలు

రుద్రవరం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : భూరీసర్వే జరిగిన గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దారు చంద్రశేఖరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని వెలగలపల్లె గ్రామంలో గ్రామసభ నిర్వహించి, రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రైతులు చేసుకున్న దరఖాస్తుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వీఆర్వో నీలకంఠేశ్వర్, నారాయణ, ఓబయ్య, సర్వేయర్లు రమణ, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం



బోయలకుంట్లలో పింఛన్లు అందజేస్తున్న మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి

శిరివెళ్ల, నవంబరు 1(ఆంధ్ర జ్యోతి): రాష్ట్రంలోని పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ మండల కన్వీనర్, మాజీ ఎంపీపీ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని బోయలకుంట్ల గ్రామంలో లబ్ధిదారులకు ఆయన శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. శిరివెళ్ల గ్రామంలో మాజీ జడ్పీటీసీ యామా గుర్రప్ప, నాయకులు పీపీ లింగమయ్య, కొండబోయిన బాలచంద్రుడు, తిరుమల రవి పాల్గొన్నారు.

పండ్ల తోటలతోనే ఆర్థికాభివృద్ధి

- ఉద్యాన వనశాఖ జాయింట్ డైరెక్టర్ దేవమునిరెడ్డి



మాట్లాడుతున్న హెచ్‌వో ధరణి

ప్యాపిలి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పండ్ల తోటలతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఉద్యానవనశాఖ జాయింట్ డైరెక్టర్ దేవమునిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పీఆర్‌పల్లి, నల్లమేకలపల్లి, హుసేనాపురం గ్రామాల్లో ఆయన అరటి తోటలను పరిశీలించారు. జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ నీటి వనరులు తక్కువశాతం ఉండే రాయలసీమ ప్రాంతాల్లో పండ్ల తోటల సాగు లాభదాయకంగా ఉంటుందన్నారు. దాదాపు అన్ని రకాల పండ్ల తోటలకు ప్రభుత్వం రాయితీలు కల్పిస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి నాగరాజు, స్థానిక అధికారి కళ్యాణి పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం



మాట్లాడుతున్న హెచ్‌వో ధరణి

కొలిమిగుండ్ల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఆయిల్‌పాం సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని హార్టికల్చర్ సబ్ డివిజన్ అధికారి ధరణి అన్నారు. శుక్రవారం మండలంలోని బి. ఉప్పలూరు, పెద్దవెంతుర్ల గ్రామాల్లో ఆయిల్ పాం సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలో పది హెక్టార్లలో ఆయిల్‌పాం సాగుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆయిల్ పాం సాగుచేసే రైతులకు ప్రతి ఏడాది రూ.21000 ప్రోత్సాహంగా అందిస్తున్నట్లు తెలిపారు. వీహెచ్‌ఏ స్నేహలత రైతులు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం



ఆళ్లగడ్డలో నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్యులు

ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆర్యవైశ్యం సంఘం నాయకులు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహాలకు ఆర్యవైశ్యులు పూల మాలలు వేసి శుక్రవారం నివాళి అర్పించారు. రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని అన్నారు.



బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లె గ్రామంలోని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు



చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాలలో పొట్టిశ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ప్యాపిలిలో పొట్టి శ్రీరాములు చిత్రపటం దగ్గర నివాళులు అర్పిస్తున్న ఇంటర్ డీఈవో, తదితరులు



కోవెలకుంట్లలో



బనగానపల్లెలో...



డోన్‌లోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



బేతంచెర్ల: విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం